శ్రీతత్త్వార్థముక్తాకలాపము

S.No. 440

Tathvardamukthakalapamu

Timmaladasayya

1905.

ఓం

తత్త్వార్థముక్తాకలాపము.

ఇది,

శ్రీమదఖండ సచ్చిదానంద స్వరూప సాక్షాత్కార
సద్గురు దత్తాత్రేయ పీఠసంవర్థిత
పరంపరాచార్య
శ్రీమాన్, కప్పావంశ పయః పారావార
రాకా నిశాకరుండును నగు
పరమహంసస్వరూపు
లైన
శ్రీమద్వేంకట రాజ యోగీంద్ర
చరణ సేవకుండు

శ్రీమాన్ - తిరుమల దాసాఖ్యునిచే
రచియింపఁబడి,

చెన్నపట్టణము. చాకలపేటపోస్టు.
నెం. ౨౮ కొల్లావారి అగ్రహారమునందుండు
పమ్మి - త్యాగరాయసెట్టిగారి,
శ్రీరాజరాజేశ్వరీ నికేతన ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.
1905.

వెల అణాలు. 2.

పుస్తకముల జాబితా

ఈను భాగ్యులైన వేమనయోగిచే రచియింపబడిన వేదాంతసిద్ధాంతము అను వేమనపద్యములు-౫౦౦-తాత్పర్యసహితం ప్రథమప్రకరణము. రూ.౦-౧౪-౦

శ్రీవేంకటాచల మాహాత్మ్యము వచనకావ్యము. ఇందు వేదాం[illegible] క్రమ బగు విషయ[illegible] వత త్త్వ [illegible] సుమానలి [illegible] సాంఖ్య అమనస్క భావములు ౩[illegible] పద్యములు. ౦-౪-౦

సుట[illegible] వచనము. [illegible]-౫-౦

వేమన[illegible] లప్రకరణము [illegible] సర్వ అచినవిమేలు. ౦-౧౨-౦

వేదరహస్య సిద్ధాంత గురుబోధామృతము. ౮-౬-౦

రామప్రశ్న శ్లో. తా. ౦-౨-౮

విష్ణుపురాణము ద్విపద. ౦-౧౦-౦

వినోదకథామంజరియను నీతికథలు.౦-౪-౦

భల్లాణరాజు చరిత్ర వచనం పూర్వభాగము. ౦-౪-౦

భక్తలీలామృతమువచనం ౬౩ శివభక్తుల మహిమలుగలవు. ౧-౦-౦

శేషధర్మను వచనకావ్యము. ౦-౧౦-౮

వేదాంతజ్ఞానబోధిని సాధకుకు జ్ఞానికిని జరిగినప్రశ్నోత్తరవు. ౦-౫-౦

అవధూతగీత ప్రతిపదాంధ్రటీకాతాత్పర్య సహితము. ౧-౦-౦

కూర్మనయోగి శతకము. ౦-౧-౦

రాజయోగానందము వచనము. ౦-౬-౦

శ్రీశైలస్తోత్రతత్వబోధామృతము.౦-౧-౦

శ్రీరామస్తవరాజము ౦-౧-౦

భగవద్గీత. శ్లో. తా. పాకెట్ సైజు [illegible] కాకితములు-కిత్తానుబైండు.౦-౧౪-౦

కైవల్యామృత యోగానుభవ ప్రకాశిక. పద్యములు తత్త్వములుగలవు.౦-౫-౦

అజామిళోపాఖ్యానముహరికథ. ౦-౨-౦

శృంగారశుకసప్తతికథలు. ౦-౬-౦

మార్కండేయ చరిత్రము - స్త్రీలపాట. ౦-౧-౬

పరమేశ్వరశతకము. ౦-౧-౦

భూషణశతకము. ౦-౦-౬

దత్తాత్రేయశతకము. ౦-౦-౬

భీమలింగేశ్వరశతకము. ౦-౧-౦

శ్రుతదేవునిచరిత్రము. ౦-౪-౦

కోనాల- వేణుగోపాలశతకము. ౦-౨-౦

భగవద్భజనకీర్తనలు. ౦-౨-౦

భగవన్నామకీర్తనలు. ౦-౨-౦

తారకామృతసారము. ౦-౬-౦

అచలగీతరత్నావళి. ౦-౩-౦

సుహూర్తసంగ్రహము. ౦-[illegible]-౦

శ్రీమన్నారాయణధ్యాన మంత్రము.౦-౦-౬

సీతారామాంజనేయం టీ. తా. ౧-౬-౦

కేదారీశ్వర నోముల వ్రతకథ. ౦-౦-౬

పార్వతీశ్వరశతకము. ౦-౦-౬

సచ్చిదానంద రామశతకము. ౦-౦-౬

రామశతకము. ౦-౦-౬

శాంతానందయోగిరామశతకము. ౦-౦-౬

ఆశ్చర్యకథాతరంగిణి. ౦-౬-౦

సకలసువిచారసంగ్రహము. ౦-౬-౦

తత్వార్థముక్తాకలాపము. ౦-౨-౦

దశవింశతితత్త్వకందార్థములు. ౦-౧-౦

సచ్చిదానందబోధామృతము. ౦-౮-౦

భోజరాజుకథలు. ౦-౬-౦

ఇవి మొదలైన సకల గ్రంథములు వలయువారు చెన్నపట్టణము పాతచాకలపేటయందుండు శ్రీరాజరాజేశ్వరీ నికేతన ముద్రాక్షరశాలాధికారి యగు పమ్మి త్యాగరాయసెట్టిగారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

శ్రీ

తత్త్వార్థముక్తాకలాపము.

అను

సుప్రసంగము.

శ్రీమద్వేంకటార్యం భజేహం భజేహం.

సకల పుణ్యపురుషులకు తెలియజేయు అభిప్రాయం జేసిన.



నేనేకాగ్రచిత్తుండనై యున్న సమయంబున నొకభక్తపరాధీశ శిఖామణియను పురుషుండు హఠాత్తుగా యేతెంచి పద్మాసనస్థుండై యున్న నన్గాంచి శ్రీమదధ్యాత్మ తత్త్వరహస్య వినోదస్వరూపా=యని నానావిధముల వర్ణించి ముకుళిత హస్తుడై నిలువంబడి యుండ అంత నేన తని జూచి యెందు నిమిత్తమై వర్ణించెదవప్పా యని అనగా అయ్యా నేను (శ్లో) ఉత్తమం జ్ఞానచింతాచ। మధ్యమం శాస్త్రచింతయా। అధమం దైవచింతాచ। తీర్థయాత్ర్యా ధమాధమః॥ యను ప్రకారంబున ఉత్తమజ్ఞానం బెఱుంగన్గోరి బహు వత్సరముల నుంచి సాక్షాత్ భగవద్విషయములయం దనురాగంబు గలవాడనై యదార్థజ్ఞాన సుసూక్ష్మ మార్గమును దెలియ సద్గురు పుంగవుల నాశ్రయించి నిజానందానుభవంబు గాంచి జగద్విలక్షణంబగు సాక్షాన్మోక్ష స్వరూపావలోకనచే జన్మరహితులమై యుండుదమను అంతరంగమందెపుడును తదేకతలంపుగలవాడనై సద్గురు సమూహములకు నానావిధ శిశ్రూషలు శ్రద్ధాభక్తియుక్తులచే నేను జేసినటుల యితరులు యెవరును చేసియుండరనునట్లు ఉపచారముల జేయుచు సందేహపుంజ హృదయుండనై దివారాత్రులు సంశయంబు లనేటిబాధలచే నానాశ్రమలం జెందుచున్నాను= అనగా యో పుణ్యపురుషా= నా మనవి యేమన్నను, ప్రాచీన సందే

[illegible]ంబొకటి కలిగి యుండి ఇహపరంబుల నాసంగు కర్మజన్యంబులౌ స్రక్చందన వనితాది విషయ భోగంబులును మరియు కర్మజన్యంబులౌ రంభాద్యప్సర స్త్రీసంభోగాది రూపు రూపంబుగా బట్టిన ధర్మార్థ కామమోక్షంబులని చెప్పంబడు చతుర్విధ పురుషార్థంబులు భ్రాంతి సహితమా? లేక భ్రాంతిరహితమా? యనుటయు, నిజార్థోపదేశ జ్ఞానమునకు మార్గం బెయ్యదియో యను సంశయంబు నాడెందంబున సర్వకాల సర్వావస్థల యందు గుంపుచుండెను పై నుదహరించిన వెల్లయు నిస్సందేహంబుగ నెరుంగుటకు ఈప్రశ్నంబు అప్పటప్పటికి అనేక గురువులం జేరి యడుగుచూ రాత్రింబవళ్లు ఇట్టి జిజ్ఞాసం గలవాడనై సంచరించుచుంటిని. ఇందున నేనడుగు విషయములం బట్టి.

బుధవరుల ఉదాహరణ ప్రచారము.

(౧) కొందరు శాస్త్రజ్ఞాన పండితులు యనేక ఉదాహరణములన్జూపిచెప్పిరి. (౨) మరికొందరు మౌనవ్రతులై కరాటసౌజ్ఞలచేతగు ఉదాహరణములను జూపిచెప్పిరి. (౩) కొంతమంది కాయవస్త్ర ధారులు వాక్చాతుర్య విచారముచే కొన్ని దృష్టాంతములు జూపిచెప్పిరి. (౪) లక్ష్యార్థజ్ఞాన ధురీణులమని పేరొందినిన కొందరు అర్థజ్ఞాన బాహుళ్యముచే భాగవతాది గ్రంథములు చదివి జదివి ముఖస్తముగా తద్విషయ దృష్టాంతములు జూపిచెప్పిరి. (౫) మరికొందరు యతీశ్వరులు, అవధూతలు, సన్యాసులు, యోగీంద్రులుయంచు నామంబుల వహించి నవలక్షు వేదాంత యుక్తులజేతను అపరిమిత సంస్కృతాంధ్ర పలుకులచేత ననేక వుపన్యాసములు జేయుచూ వాగ్జృంభణ బాహుళ్యముచే బహువిధ సాదృశ్యములుజూపి చెప్పిరి. ఈప్రకారము నానా తెరంగుల జెప్పుచుండిన గురుపుంగవుల వాక్యములు నేనడుగు విషయమునకు వారివారికి దోచినటుల జెప్పుచు యొకరు ఉపన్యసించినటుల మరియొకరు సంబంధములేక వుపన్యసించుచు యుంటూయుండ, యీగురుకులసమూహమందు ననేకులు యనేక విధంబుల బ్రవర్తించినను బ్రహ్మ, క్షత్రియ,

వైశ్య, శూద్ర, చండాలులను వర్ణములును ఇంకయు నానాజాతి భేదంబు లెన్నియున్నను యాజాతి భేదంబుల నెంచక సిగ్గువిడచి మెగ్గు లేక తగ్గుమొగ్గి వారలు జెప్పనట్టి బహువిధ వాక్యముల శ్రవణానందుడనై చక్కగా విన్నను సంభావన, అసంభావన విపరీత భావంబులు రహితపడక కేవలము నామనంబు వివిధసంకల్పములను కారణవిలోకిక్రి- తత్తరపడుచుండెను. యిటుల ముందు వెనుక దోచకవానివలె యున్నను పరమ వైరాగ్య ధైర్యుండనై మిగుల యధార్థస్థితి తెలియవలయునని దీర్ఘతలంపుగలవాడనై "సాధూనాం దర్శనం పుణ్యం" బను న్యాయంబే పరమ సౌఖ్యంబనిమెంచి అనేక పుణ్యపురుషుల స్థానముచు త్రికాలములయందు విడువని భగవధ్యానము జేయుచు, శ్లో॥ గ్రామే గ్రామే కుటీరమ్యా। నిర్జరే నిర్జరేజలం ॥ భిక్షాయాం సులభంచాన్నం। విభవైకిం ప్రయోజనం ॥ బను యభిప్రాయంబు స్థిరపరచి సంచరించుచు ఈనెల్లాపమండలమున కేతెంచి బహువిధ శాస్త్రజ్ఞాన పండితులనుచూచి సద్విషయాను గుహ్యముగా భాషించుచు తదనంతరము కోటపేటల యందుండు సాధుసజ్జనులన్జూచి నమస్కరించుచు అచ్చటచ్చటగురువులనియు గురుపుత్రులనియు నామములధరించి పూజింప బడినవారై నిట్లు వారు వారు ఆర్యులకు ఉపచారములు జేయుచు ఒకరికొకరు భగవత్ప్రసంగములు సల్పుచూ యుంటూయుండ అట్టి భక్తసంఘమున తమవార్తయు విని తాము విరచించినకృతులు అమృత తుల్యంబులై యొప్ప మృధుమధుర వచన రచన పటుకవిత్వ ప్రబంధంబులగు,

(౧) సకలసువిచార సంగ్రహమును. (౨) దశవింశతితత్వకందార్థములును. (౩) విచారజ్ఞాన కీర్తనలును. (౪) లిఖితోత్తర రహస్యములు యనువీటనికొందరుపరమభక్తపరాధీశులు చదువుచూగానముచేయుటంజూచి విచారించుకొంచూ అయ్యా! మీసన్నిదికివచ్చితినియన.

—※ ఆచార్యుని వాక్యము. ※—

అందుకు నేనేమియు నెరుగనన్ను యాత్తరంబెడి విడపలతనివినయ

గురుభక్తి విశ్వాసములంగని తెలిసి జలియుని ప్రసంగముల కొన్ని శే తి యెటువలెనన్న నువినవోయియప్పా! నిజగురుశ్రేష్ఠులకైన లెక్కింపశక్యంబుగానిదియగు అనర్గళ ప్రవాహరూపంబైన సందేహంబుల నివర్తి జేయ నాకుశతరంబె. యెరిగి యెరుగని యుబ్బంది తెల్వి విచారంబె మున్నై నను మరియునెవరైనను చేయుచుందురు. అయితే యెట్టి వివేక పూర్ణులై నను తొలుత గృహస్థాశ్రమమందుండి వేదాంత శాస్త్రములనుతత్సంబంధమగు శ్రుతి, స్మృతి, ఇతిహాస యుక్త్యనుభవంబులచే నిజగురువులైన తత్త్వజ్ఞులు సకలసంశయ రహితులై లక్ష్యజ్ఞానామృత పానతృప్తులై మూఢ్య పలుకులవలన ఇహసంబంధ సందేహములైనను పరమార్థవిషయ సందేహములైనను చర్చించి అనుభవజ్ఞాన యుక్తులవలన సాంగముగా తగు ఉదాహరణ మూలముల చూపి శిష్యమండలికి క్రమక్రమంబున సకలసంశయముల నివర్తిజేసి భవవారధిని దాటించి నిర్భరానంద సముద్రమందీదులాడ గలిపి ప్రకృతిద్వయ దోషరహితునింజేయు గురువులే సద్గురువులని యేనునుపుణ్యపురుషుల సహవాసమువలన వినంబడి యుండుటయేగాక ప్రాచీనమందు తత్త్వార్థ వేత్తలయిన అచల పరిపూర్ణులు విరచించిన సంస్కృతాంధ్ర మహద్వాక్యముల నెల్లయు సకలజనోపకారార్థముగ మస్మజ్ఞానంబుల స్పష్టమగునటుల గ్రంథాంతరేణ సూచింప చేసియుండ గంటిని, మరియు యెవ్విధంబనిన.

శ్లో॥ స్వానుభూతి రసావేశా। దృశ్యశబ్దా ఉపేక్షితః।
నిర్వికల్ప సమాధిశ్చ। నివాతస్థితదీపవత్॥

అనున్యాయంబున తన్మయ త్వస్థితియను స్వానుభవ రసానందసముద్రమందు మునుగుటవలన దృశ్యములును శబ్దములును లేనిదై గాలిలేని దీపము వలెయుండు స్థితి యెద్దియో (యదియ) నిర్వికల్ప సమాధియనబడు. ఇట్టి యెడతెగని అభేదానంద స్థితిని మున్ముంబు నవర్యులు సర్వకాల సర్వావస్థలయందు విడువక యెల్లప్పుడు పొందుచు యీస్థూల, సూక్ష్మ కారణ, మహాకారణ, కైవల్య శరీరములను పంచ దేహంబుల నవ్వారు

గా, విచారించి విచారజ్ఞాన భరితులైనట్టి యున్మని మనోన్మనిస్థితి గలుగునట్టి సుమహాత్మ్య రహస్య క్రమంబులు చక్కగా నిక్కిలి దెలసి అనగా బ్రహ్మ విద, బ్రహ్మవిద్వర, బ్రహ్మవిద్వరీయ, బ్రహ్మవిద్వరిష్టులను మత్స్వరూప తత్త్వప్రకారంబులు గనుంగొని పైచెప్పిన శ్లోకానుభవరీతిని నిర్వికల్పస మాధి నిష్ఠనుబొంది సమస్త విషయంబుల విచారించినట్టి విచారాంతము ను జగజ్జీవేశ్వర ప్రపంచమును మరచి సర్వసంగ పరిత్యాగులై విహ రించు పరమభాగవతగురువరేణ్యులను సర్వపాపవిముక్తులనంబడు ఇవ్వి ధంబున పిండపదరూపరూపోపదేశజ్ఞప్తి కళామాత్రులు. తమ శిష్యబృం దములకు బద్ధముక్తి ప్రకటముక్తి భావంబులదెలిపి నిర్మలమైన మానసము చే నిర్మలంబుగ బోధించు గురువులే సద్గురువులుగాని తక్కిన కర్మాస క్తాభిమానంబులచే గాఢతర వేషభాషల వలన కాసువీసములకు కర్మ ములు వడికట్టుబాధ గురువులకు జీవన్ముక్తి యెట్లు ఘటించును. మరియు తమతమ అంతరంగమున యదార్థమగు స్వానుభవసిద్ధి గలుగకయున్న, తమ శిష్య సమూహములకు సంశయరహిత మొనర్చి పావనులజాయ నందువలనను, గలుగునట్టి దోషంబేమని వర్ణింపుదును అనగా తాముజె డి యితరులను జెరుపదలంచి „వృట్టికెక్కనమ్మ స్వర్గానికేమి యెక్కనే ర్చు" యను సామితె చందమున వర్తించుచు మిగుల ఊర్జితశరీరంబులమ త్తతచే జనులకెల్లరకు కొన్నిరాక్షస మహిమల జూపుచు పిదప „ఇ తోభ్రష్టః తతోభ్రష్టః" యనున్యాయ ప్రకారంబున ఇటు ఇహమునకు గాక అటు పరమునకుగాక ఉభయ భ్రష్టత్వము సంభవించిన అల్పవి ద్యాదురంధరగురువులకునుఅంతటివారే వర్ణింతురుగాని విచారజ్ఞాన భ రితులు భ్రమింపరు మరిమరి వర్ణింపరు. ఇవి ఇట్లుండుటయున్నాక యి ప్పుడు జరుగు భూతభవిష్య ద్వర్తమాన కాలంబులలో ఈమహీమండ లమున అనేకులు నానా నామంబులు ధరించి వర్తించుచూ బహురీతు ల అభిప్రాయములం జెంది నిశ్చయంబైన నిర్ణయంబెరుగక „గాజుం టగుక్క కలవరపడురీతి„ టక్కరి ఫలుకులవలన దిక్కుదోచక జింహ

జా పటలచే షడ్రసోపేతములైన భోజన భాజనాదులగు విషయ రసంబులను శాశ్వతంబులని దలంచి శరీరముల బహుమెరుపుతో మత్తతబెంచి ప్రవర్తించు ఆర్యవర్గముల కెల్లరకు దీర్ఘతరమైన యొకానొక నిశ్చయంబు వారివారి డెందంబుల నగలిగియుండును-యెటువలెనన్నను.

ఆర్యవర్గముల అభిప్రాయంబులు.

బాలకా వినుము, మరియు ఈప్రపంచంబునందు (వేదాంతంబన) జనుల కనేకులకు విపరీత సంశయంబులం గలిగించు నటుల సందేహించుటయుం గాక అత్యంతంబైన భయంకరమును తద్విషయముల చక్కగా అనుష్ఠించుటకు దరిదాపు దేహమునందున నానాకష్టతరంబైన దరిద్రదుఃఖంబులు యనుభవింతుమని కొందరు మందప్రజ్ఞులు దలంచెదరు.

అటువలె వేదాంత విషయముల సంతోషముతో కొంతవరకు సాధించినవారు బహుమంది పైవారి అభిప్రాయనుల చొప్పున మిక్కిలిభయభ్రాంతులై సందేహపరులై యున్నారు. కారణంబేమన, బ్రహ్మత్వము తమకు సిద్ధించుటయందు ప్రతిపాదించు విషయమై సాంగోపాంగముగ పరమార్థ చరమార్థ భావార్థంబులగు భక్తివైరాగ్య జ్ఞానబోధోపరతి తాత్పర్యంబుల విచారించుచుగాగా ఇహపరంబులలో కోరందగిన వస్తువులు లేక అచలానుభవంబు వలన భగవదైక్యస్థితి గలుగుచున్నది. అనగా, సర్వేంద్రియ శూన్యత్వముగల జననమరణాద్యవస్థలులేక ఇతఃపర భేదదృష్టి గాన్పించక సకల సచరాచరంబెల్ల అచలపరిపూర్ణమయమై దోపింపు. ఇందుచే మరిమరిఈమానుష జన్మంబులే యెత్తుచుండినట్లయిన యిహలోకంబున సమస్తవిషయ రసంబులం గోరుచుజింహాచాపల్యంబువలన గుంహ్యాచాపల్యంబులన్నరిగి వనితానందన చందనాది విషయ వ్యామోహంబులగు నిత్యసుఖంబుల యనుభవించవచ్చునని యిటుల శుకపిక ప్రసంగములును సకల విషయానుభవంబు లనుభవించుటకు లేక ఒక జన్మంబుననే భగవదైక్యంబగు జన్మరహితమార్గం బెరింగినట్లయిన శూన్యగతి గలిగి ఇహలోకంబున కర్తృత్వ భోక్తృత్వాదులు లేక రస

వర్గంబులు భుజించి తృప్తిబొందుటకు వీలులేకుండుననీ, ఇటువంటి నా
నావిధ తలంపులవలన వికలంబై సకల భయభ్రాంతి వలన గలుగుకొంచ
టే చపలగురు సమూహముల అభిప్రాయంబు లిట్లుండును. ఇదియునుం
గాక మరియు దట్టమైన డాంబిక వేషంబుల ధరించు అనేక ప్రకారంబు
ల తమతమ డెందంబున నానా తెరంగుల అపరిమిత నిశ్చయంబులం గలి
గియుందురు. రెండి ఈ మహనీయ తన్వరులకు జన్మాంతర పుణ్యఫలంబ
పరిపాకంబువలన జ్ఞానోత్పత్తి కలుగు తారాభ్యాసమునుంచి క్రమక్రమం
బున నిర్గుణయోగాంగముల అభ్యసించుచు తత్వార్థమందెల్ల సుసూత్ర
ములున్నవో యన్నియును సాంగముగ గ్రహించి సాక్షాత్ అచల
పరిపూర్ణ బ్రహ్మంబే తానను నిశ్చయంబు గలుగువరకు కర్మయోగం
బాచరించుచు పిదప సకలాను భవవిషయ సమూహములన్నియు నొ
క్క పెట్టునిరాకరించి బ్రహ్మవిద్వరిష్టస్థితి యెట్టిదియో దానిని చక్క గా
శోక్కలి విచారించి చెట్టుపుట్టలయందును కొండగుహా గుహాంతరముల
యందును నిర్భయుండై నిరపేక్షుండై నిష్కళంకుండై దూషణ భూష
ణ తిరస్కారముల మీరి "జీవన్ముక్త దేహస్థితిని" ప్రవర్తించు పురు
షోత్తముండు ధరణిని ఒకానొక దుండునే గాని తరుచుగానుండరు. ఇ
ట్టిపుణ్య పురుషునికి అట్టితన్మయతస్థితి గలుగక పూర్వము గృహస్థాశ్ర
మమందు ప్రవర్తించి లోకాను గుణ్యముగా నుండునపుడు వేదశాస్త్ర
పురాణశ్రుతి స్మృతి ఇతిహాస సకలతత్వార్థముల వివరించుచు అనగా,
భక్తోత్తమా వినుము.

శిష్యబృంద లక్షణము.

శ్లో॥ గురవో యత్రపూజ్యంతి । యోగినాం తత్రపూజ్యతా ।
శ్రేయాంసి బహువిఘ్నాని । శిష్యజాగ్రత జాగ్రతః ॥

యను న్యాయంబెరింగి యాపుణ్య పురుషులు కర్మజ్ఞాన విచార
ములంజేయుచు వాటివాటి శుభాశుభ లక్షణంబుల సమయోచితంబుగ
సకలజనులకు దెలుపు సమయంబులను ముముక్షువులు గనుంగొని బహు

వినయ భక్తిపూర్తింగలిగి ముకుళితహస్తులై వారిచెంత దీనులుగా జేరి శా
స్త్రోక్త ప్రకారంబున చతుర్విధ శుశ్రూషలం జేసి నిత్యకష్ట నమస్కార సం
దానప్రదంబులకోర్చి సకల సంకల్పముల నివర్తి జేసుకుని యదార్థవిషయ
మందీసులాడక, విధము నెరుగని మందప్రజ్ఞులు కొందరు భక్తిజ్ఞానక్రి
యా నానాత్మకులు తత్త్వజ్ఞులహృదయరంజితంబౌ బ్రహ్మవిద్యా వినో
దాను భవరహస్యంబుల పై చెప్పిన ప్రకారంబు చక్కగా ఆశ్రయించి
గ్రహించుటను బాయుమాలి,

ఉ॥ గురుతుగ నాల్గు పాదములు కొమ్ములు తుండము ఘీంకృతంబునా
కిరుపురికి న్సమంబె మరియొక్కవపక్ష యుగంబు నేను ఖే
చరుడను తాను భూచరుఁడు సాటియెనాకని దోమమీరిసి
స్థురమును బల్కినట్లుగ బుధుస్పరిహాసము చేతుర ల్పులున్॥

యను తాత్పర్యంబు వలె ఆయొక్క అనుగుణ్య ప్రవర్తకుల నానావిధ వర్తమాన భేదంబుల ఆక్షేపించుచు పరమతంతులై తర్కతర్క వేదాంత వాదంబులం జేయుచు వారు హెచ్చుయగుటయెట్లు మన మునీచులమగుటయెట్లుయను నానాకల్పిత అభిప్రాయంబుల చేదీక్షలు బెంచి గురుద్రాక్షమాలలు కంఠమునవేసి పరికొన్ని చేబూని గిరగిరద్రిప్పుచు భూతియు కుంకుమరేఖయు కాషాయవస్త్ర దండకమండలములయు తోడాలు యిట్టి దట్టంబైన డాంబిక వేషములధరించి యింతకుమించిన సౌఖ్యంబిన్ని యితరమార్గంబేమియు లేదను దీర్ఘతలంపుచే యిట్లు వకరి జూచియొకరు తమతమ పాదముల తామే నమస్కరించుచు "తొండము దిరి పూసరిల్లియగామో" ననుసామెత ప్రకారంబున వాక్చాతుర్య పటాటోప ప్రభావములచే పొట్లుపడుచున్నారు. మరిన్ని యథార్థులవద్ద కేతెంచి తమతమ హృదయగతమగు వివిధసంశయముల నివర్తిజేసికోనుటకు వస్తుజ్ఞాన విచారములేక అభిమానంబులవలన మనమున్న యిథా స్థుయను పించుకున్న ట్లైన ఇతరులచే పూజింప బడ్డుదుమను అజ్ఞాన

శ్రీతత్త్వార్థ ముక్తా కలాపము.

తలంపులచే కల్లాగొల్లుపడు గురువులని ప్రసిద్ధి కెందిన నిష్కపటులగు జ్ఞాన సమాన్యులకు ఏవిధముచే నిత్యముక్తి ఘటించునని దలంచుచు. అట్టివారిని కొనియాడుటకు నాకశక్యమయి యుండుటయే గాక నుండిన పృథ్విపు యీభూమిని జరిగెడు గురువుల సమూహమందు "అబద్ధము చెప్పితె నిజము చెప్పువాని గుద్దులోగూటము గొట్టినట్లుండ వలెనను" సామెత చందమున కాలోచించుచు బోధగురువులు యెవరైనదిన్ని బాహ్యగురువులు యెవరైనదిన్ని తెలియక సమత్వంబై యుండుట వలన యింటింటికి యేకగురువులైనందున వేదాంతాంతర్గతంబౌ బ్రహ్మవిద్యానుసంధాన అనుసర్గ గారుణంగాను భవమునకు, అల్ప విద్యార్థులచేతను, శర్మ సక్తాభిమానులచేతను, కేవలము మంత్రప్రజ్ఞులచేతను మాన్యులై యున్నట్లున్నది. ఇదియునుంగాక నేను యీభూమిని సంచరించి ఆర్యసంఘముల నేస్తముచే అప్పటప్పట కొందరి నడవడికలుజూచి గురు, ఋషి, భూసుర సమూహ తారతమ్యంబులయందు నాయనుభవముకొలది సకల విద్యార్థులకును, ఇతర పుణ్యపురుషులకును, చక్కగా తేటతెల్లముగ దెలియునట్లు శాస్త్రోక్త ప్రకారంబుగ అష్టవిధ గురులక్షణంబులనువారివారి యభిప్రాయంబుల మిగుల విచారించి జెప్పెదను.

—* ఆచార్యవరుల అవలోకనము. *—

పురుషోత్తమా! ఆకర్ణింపవలయును. యెట్టులనగా,

(౧) బోధక (౨) వేదక (౩) నిషిద్ధక (౪) కామక (౫) సూచక (౬) వాచక (౭) కారణ (౮) విహితమని యెనిమిది ప్రకారంబుల గురువులు గలరు. అందు,

౧. షడ్శాస్త్రముల యందుండు శబ్దార్థముల బోధించు నాతడు బోధక గురువు.

౨. వేదవాక్యముల తాత్పర్యమును చక్కగా దెలిపి శ్రవ్యసంధానము రూపించు నాతడు వేదకగురువు.

౩. యజ్ఞదానాదృష్టకర్మంబులచే ఐహికాముష్మిక భోగంబులు

వచ్చునని బోధించునాతడు నిషిద్ధక గురువు.

౪. పుణ్యకర్మ పాపకర్మ మిశ్రకర్మంబను త్రివిధకర్మములచేయిహ పర లోకసౌఖ్యా సౌఖ్యంబులు వచ్చునని చెప్పు నాతడు కామకగురువు.

౫. సకలానుభవము నెరిగి వివేక ముఖముచే శాంతశమదమాది సద్గుణముల గల్పించునాతడు సూచకగురువు.

౬. సమస్త విషయములయందు విరక్తి గలిగించి తదాత్మాను రాగ ప్రదంబు గల్పించు నాతడు వాచకగురువు.

౭. జీవేశ్వరైక్యజ్ఞానము దృఢముగా కలుగ బోధించు నాతడు కారణ గురువు.

౮. నానావిధ సంశయంబుల నివర్తిజేసి నిత్యముక్తి గల్గునట్లుపదేశించు నాతడువిహితగురువు.

ఇవ్విధంబున ప్రవర్తించుట యుంగాక మరియు వినుము ఓయి భక్తవత్సలా!

—❋ గురుజనంబుల మతభేద కల్పనలు. ❋—

అనేకవిధంబులైన మతంబుల నవలంబించి „సత్యంజః విరోధంచ ఆసత్యం జనరంజకం" యనున్యాయ ప్రకారంబున అసత్యము, అకృత్యము, అన్యాయము, యీ మొదలుగాగలవి లోకంబునందు జనులకు మిగులరుచికరంబుగా యుండుటంబట్టి మతగురువు లనేకులనానా తెరంగుల బోధించుచు సంచరించుదురు. వారియు పైజెప్పిన పద్ధతుల ప్రకారంబయినను నొకానొక్క పద్ధతియందు నిర్ధారణయుంచి ప్రవర్తించు నట్టులయిన ఉత్తములని జెప్పనగును. అలాగైననుయుంచక తాము వర్తించు మార్గములయందు ఆది అంత్యములు దెలియక „రాజుమెచ్చినదె రంభ తానుమునిగినదె గంగ" యన్నట్లు యెట్టుందోచక తమకుతా మెనానా మతముల గల్పించి తమ కనుగుణ్య ప్రవర్తకులగు శిష్యసమూహంబులకు ఉపదేశించుచు „కౌపీనసం శతఃగౌర్థం అయంపటాటోపః" ఆ

ను వాక్యంబు పలుకు విధంబున భిన్నాభిప్రాయంబులచే సందేహసహిత హృదయులై వారిలక్షణమను శ్రేష్ఠులయందు వివిధ మతభేదంబులవలన మా శివమతం బెక్కువయందు కొందరెన్నుదు మరియు మావిష్ణుమతం బెక్కువ యనుచు కొందరెన్నుచు యిట్టుల అనేక జనసమూహంబులుం జేరి ఒకరికి నొకరు పరిపరి విధంబులయిన భేదవాదంబులున్జేసి ఇహపరములకు దూరులై సర్వసమ్మత మార్గం బెరుంగక, అనగా -

శ్లో॥ శివాయ విష్ణురూపాయ। శివరూపాయ విష్ణవే॥
శివస్య హృదయం విష్ణుః। విష్ణోశ్చ హృదయం శివః
యథా శివ మయో విష్ణు। స్సర్వం విష్ణుమయశ్శివః॥

అను శ్లోకానుభవ రీతిని పరను యోగీంద్రులందరు యెందును ద్వంద్వభేదం బెంచక జగదాది సర్వప్రపంచం బెల్ల వ్యాపించి భగవంతుండు పరిపూర్ణుండై ములుగువ్వ సందులేక నిండి నిబిడీకృతంబై యెచ్చట స్ఫురిణమించి ప్రకృతిద్వయదోషరహితుడై "ఏకమేవాద్వితీయంబ్రహ్మ" మను శ్రుతివచనప్రకారంబున తనకు రెండవవస్తువులేక ఒక్కండైసకలభువనంబెల్ల ప్రకాశింపజేసి ప్రకాశించుచున్నాటుల నిరంతరము తమయోగానుభవ దృష్టింగాంచి శ్రుతి, స్మృతి, యితిహాసపూర్వకంబుగ అఖిల జనులకు స్పష్టంబుగ తెలియునట్టుల నొక్కి వక్కాణించియుండ కొందరుఅట్టినిర్మలంబయిన బ్రహ్మవిద్యానుభవంబగు సుసూక్ష్మమార్గం బెరుంగక రాత్రింబవళ్లు,

క॥ దేవతలు సిద్ధసాధ్యులు। వావిరితలపోసి సాధు వాదంబులచే
ఆవివర మెరుగకనుత। ద్భావంబున జననమరణ బాధలడంగెన్॥

అనుపద్య వివరంబుగ గురువులమని గురువులకు గురువులే వీతరించుకొనుచు అనాదిబాధితంబగు మనోసంశయంబు లుడుగక మేము సర్వోత్తమంబగు పరిపూర్ణతత్వం బెరుగుదుమని అచ్చటచ్చటకొన్ని వేదాంతయుక్తులను సంగ్రహించి ప్రసంగించుచు భ్రమికులై జీవించుచున్నారు.

౪ — మనోమాహాత్మ్యం బెఱింగిన మహాయోగు లగుదురనుట. —

ఓయి ధీమంత! వినుము. యెట్టివాఁడైనను చతుష్షష్టి విద్యాకిరీటాలంకారుండై ప్రకాశించినను గర్వాంధకారయుక్తుండై యున్నను అజ్ఞానికి యెక్కువ న్యాయపదము విలక్షణంబైనదగు మోక్షకర జన్మహిత తరుణోపాయం బెరుగ యావేశంగలవారైన సుమనసులందు మొదట "సాధన చతుష్టయ సంపత్త్యనంతరం అతశ్శబ్దార్థాధి కారిణాం అథాతో బ్రహ్మజిజ్ఞాసా" యను శ్రుతివచనము [illegible] సాధన యుక్తుండై నిరంతరము తత్త్వ [illegible] క్రమంబున సకలేంద్రియ తత్త్వ [illegible] విచారించను విచారించను, సకల భువనాధారంబైనదియు జీవేశ్వరైక్యంబు గలుగజేయుటకు ముఖ్యకారణంబైనదియు అనేక యింద్రియ సమూహంబులకు అధిష్ఠానంబైన మానసేంద్రియము యొక్క గొప్ప మనోతత్త్వంబై శేషించుచున్నది. యిట్టి మానసమె యనేక తారతమ్యంబులంబట్టి మానవరూపంబులుగను, మహాసురరూపంబులుగను, పంచమహాభూతంబులుగను, మతగురు రూపంబులుగను ఇటుల మితిమేర లేని రూపంబులు జేయు సామర్థ్యంబు గలదగుచున్నది. యెటువలెనన్నను,

సీ॥ మనసయె సంసార మాయావికారముల్
మనస్సయా లోక మోహములు
మనసయా పాపంబు మనసయా పుణ్యంబు
మనసయా లోభాది మత్సరములు
మనసయా జీవులు మనసయా జనకులు
మనసయా సుఖదుఃఖ మలినములును।
మనసయా స్త్రీలును మనసయా పురుషులు
మనసయా యఖిలాశ్రమంబు లెల్ల॥

గీ॥ మనసు గాకున్న దొకటైన మాయ లేదు।
మాయ గాకున్న దొకటైన మనసు లేదు।

అఖిలజగము మనోమాయ లగుట దెలిసి ।
బ్రతుకనేర్చిన వారలు బ్రహ్మవిదులు॥

అనియున్నది కాబట్టి అఖిలమునకు హేతురూపంబైన మనంబును గెట్టివిద్యా ప్రావీణ్యులైనను మనోమర్మంబుల విచారించి తత్స్వయం ప్రకాశమానంబైన పరశివ తత్త్వమందు ఐకమత్యము చేయవలెను. ఇట్లు సద్గురూపదేశంబు వలన సుమాత్ర క్రమంబులెరింగి ఆయొక్క ప్రత్యగ్బ్రహ్మ తేజంబున మనమును నైకమత్యముచేయు వాడెవ్వండైనను వాడే సాక్షాత్పరిపూర్ణ బ్రహ్మంబగును వాడే గురోర్గురువని జెప్పనొప్పు మరియు వాడె జనన మరణాద్యవస్థలులేని జన్మరహితుండు ఇటువలెగాక తన్ను తానెరుగని మార్గంబు లనేకంబులు గ్రహించి మనంబుదు[illegible] రవు మెరుంగక మేముస్వయముక్తి రోసిన సన్న్యాసులమని నానా నామంబుల వహించి ప్రవర్తించినను పైజెప్పిన యనుభవార్థ ప్రకారంబులు సాధించుట దుర్లభంబు రెండియు బ్రహ్మజ్ఞాన ధురంధర వరేణ్యుడు గాం డనియు జన్మరహితుండును గానేరడని (వేదాంతడిండిమ) వేదాంత శాస్త్రము ఘోషించుటయుంగాక నావిధ మెరింగిన బ్రహ్మవేత్తలుబలుకుదురు. మరియు నెటువలెననిన-

సీ॥ వేదశాస్త్రంబులు విచారించి బుధులచే జదివింపవచ్చుగా జదువవచ్చు । యజ్ఞదాన తపంబు లధికారిజనముచే జేయింపవచ్చుగా జేయవచ్చు । ఇలలోనగల తీర్థముల కేగ నన్యులబోధింపవచ్చుగా బోవవచ్చు । అష్టాంగ యోగవిద్యల నార్యులకు నుపదేశింపవచ్చు సాధింపవచ్చు ॥ తే॥ గాని యెవ్వారికైన విజ్ఞానయోగ । గతిని దేహేంద్రియములరి కట్టిపనము । నాగియంత ర్ముఖము జేసి యనవరతము । నిశ్చలసమాధి నిష్ఠచే నిలుపరాదు॥

అను పద్యాను భవరీతిని యెటువంటి ఘనుండైనను ఆత్మానాత్మ విచారముచే సవ్యముగా విచారించిన పిదప సమస్త ప్రపంచములకును అతీతంబైన పారమార్థిక మార్గమునకు మనోమనంబె కారణంబగుట

వలన జ్ఞాన విచారాంతమున మిగులుచున్నది. ఈమహా మహిమగలవా నం జెదుట బూటకంబులైన టక్కు, టమాయి, గజకర్ణ, గోకర్ణ, యింద్రజాల, మహేంద్రజాల మహత్త్వంబు లెన్ని చేసినను వాటివాటి ప రాక్రమములు మొందుకు పోకిరాక ధూమమయమై పోవును. కావున తత్త్వజ్ఞులు ప్రథమంబున మనంబునను దరిదాపు నెరింగి స్వవశము చేసు కున్నయెడల నిర్విఘ్నముగ నిర్వికల్ప సమాధిని పొందవచ్చును గాన(ఓ జ్ఞాన స్థుడా)సకల భువనంబులెల్ల పుట్టింప, పెంప, ద్రుంప, అనుగ్రహింప మూలకారణంబగు విశాలమైన మనంబునందునికియును, స్వరూపంబును, సర్వాధీనంబగుటకై సుసూత్రంబును, ఇట్లు గురుపుంగవులు ముఖ్యముగా విచారించు కర్తవ్యంబున్నది కావున విచారించెదము.

వ

—✻ మానసప్రభావము. ✻—

ఔ ఓయి తత్త్వసిద్ధోపాసకా! ఇతరమంతయు చంచలత్వంబుడిగి ఆకర్ణింపుము మనస్సు యనునది ఇంద్రియ సమూహంబుల కెల్ల ఇదియొక మనోతత్త్వ మనంబడు. ఈఅద్భుతం బయిన మానసమె జగదాది సర్వ ప్రపంచమునకు మూలకారణంబగు అంకురము ఇదియే స్త్రీ - పురుష - నపుంసక భేదప్రపంచంబెల్ల గల్పించి అగోచరంబై యున్నయది. ఇట్టి యద్భుతంబగు మనమును నాకు తగు యనుభవముకొలది కొంచెము నిరూపించెద ఈమనస్సు యనునట్టి వస్తువు ప్రణవాంగమున, అనగా బిందుమండలాంతర్భాగమై యుండి స్థూలకుండలియందు ప్రవేశించి దేహేంద్రియసమూహంబుల ప్రేరేపించునట్టి ఇంద్రియాది విషయముల యున్ను, ఇంద్రియాధిష్ఠానుల యున్ను, జాగ్రతనొందజేసి సకలేంద్రియముల సకలవ్యాపారముల విజృంభింపం జేయుచు మరియు బాహ్యప్రపంచ మందుండెడి చేతనాచేతనములగు సమస్త జీవసంఘాత చేష్టలంగూడి మిగులనాపేక్ష చేకొరంబగిన విషయ రసములయందును, అటుకొరందగని విషయరస ములన్నోయుచు కారణములులేకనే కార్యములం గల్పించుచు కేవలము మ త్తుగొని బాహ్యాంతర ప్రపంచవికార ద్వంద్వగుణంబులలో తన్నై నాను

విభ్రమముజెందుచు భిన్నాభిన్న సంశయంబులైన స్వప్నదృశ్యంబు లనే
మ జంటభ్రాంతులచే, అనగా,

శ్లో॥ భ్రమేణాహం భ్రమస్త్వంచ భ్రమేణో పాసకోమనః।
భ్రమేతేశ్వర భావశ్చ భ్రమమూల మిదం జగత్॥

యను నిజముల సమస్తము భ్రమనహీనమై చంచలత్వ మానసమ
గుచు యుండుటంబట్టి అంతటంతకు పరిభ్రమించుచు నేత్రగోచరంబౌ
జగజ్జీవేశ్వర భువనంబులెల్ల మరిమరి సాక్షాత్కరించుచు (సాధార
ణ్యంబున చరించు అంగుష్ఠమాత్రంబున) ఈషణత్రయము వికార విషయ
రసంబులను మరిమరి (సృష్ట్యాదుల పరిణామి విభాగాభోగ సక్తమై శోకమ్ల-
చు సోలుచు శీతోష్ణ [illegible] అనాదిగా [illegible]
సంసృతి చక్రంబునజిక్కి - [illegible] అజ్ఞానాంధకార [illegible]
నమునిగి తనను విస్మరించ [illegible] పునర్జన్మ [illegible]
కైవల్య సూక్ష్మ [illegible] గానక [illegible]
బులకు గట్టుపడి వికలకలుషభ్రాంతి సహితమై సృష్టిమునేర [illegible]
ణ మునకుమలినంబు జేరిన రూపలావణ్య సౌందర్యాతిశయమును [illegible]
న్పింపవో యటువలె) నైజెప్పిన ప్రకారంబున [illegible]
లిన్యంబగు సంకల్పవికల్ప కలుషభ్రాంతులచే మదోన్మత్తచిత్తమై భ్రమ
సి తనకు తానే జీవస్వరూప వేషధారియై, వనచర, ఖేచర, భూచరంబు
లగు అనంత జన్మంబులు మరిమరి యెత్తుచు సుఖదుఃఖంబులను పదార్థ
ముల ననుభవించుచు సర్వదాదుఃఖాక్రాంతుడై కాలక్రమంబున [illegible]
ఘటాకార వికృతి మాయాకబళిత మహామహిమగలమానసమునంబడు.

ఇట్టి జగదాకారంబైన మనస్సు పుట్టు [illegible] వ్యాఖ్యానముగా
హ్యాతగలవాడవై యేకమనస్సుగా వినవోయి సుజనసత్తమా! [illegible]
ప.బు గాక సూక్ష్మభావంబున ప్రత్యగ్బ్రహ్మంబగు ఆత్మజ్యోతి [illegible]
గరూపమై పిండాండాంతర్గతంబై అతిసూక్ష్మంబై యుండును [illegible]
(౧) ప్రణవాంగమనియు. (౨) సర్వకుండలినియు. (౩) [illegible]

శ్రీచక్రంబనియు (౪) బిందుమండలమనియు (౫) పిండాండమనియు జెప్పుదురు. ఇట్లనేకనామంబుల నీమానసేంద్రియమునకు ఆయాహేతువులంబట్టి నానానామధేయంబులు గలిగినవి మరియును ఈగాన్పించు బ్రహ్మాండాకారమైన పంచభూతాత్మిక మహీమండలంబెల్ల కనుమూసి తెరచినంతలో విహరించి అంతయు క్షణంబున మరపించునట్టి సామర్థ్యంబుగలదియై అతివేగంబైన పిడుగువంటి యీమనమును స్వాధీనము చేసుకొనుటకై బహునామంబులు వహించిన అల్పవిద్యా దురంధరులగు కల్లగురువులు వివిధోపాయయుక్తులెన్నిపన్నినను యీమానసంబను (బెబ్బులి) తమకు వశపడుట దుస్తరము కొందరు పెద్దలు అసురవిద్యలు యభ్యసించి మానవులకు నానామహిమలజూపి బెదరుపుట్టించి శాశ్వతకీర్తి నొందినను నిందుహృద్గతంబు నవారినారి కళ్యాట్లువారివారియంతరంగమున వారివారికే యెరుకగాని యితర జనులకెల్ల సద్గురువులే ఇవి ఇట్లుండ వెండియు ఐహికాముష్మిక భోగంబు లనుభవించుటకు బహుచిత్రములుంగల కారణంబులును నిషాకగణములును లిప్తకాలమాత్రంబున కల్పితాకల్పిత సామర్థ్యంబులుయీమనోతత్వమునకు గలిగియుండుటచే సకల సృష్టి స్థితి సంహార తిరోధాన అనుగ్రహ కర్తయగుననియు ముఖ్యహేతుస్వరూపమానసమని లక్ష్యార్థజ్ఞాన ధురీణులౌ నిజగురువులగు బ్రహ్మవిద్యా ధురంధరవరేణ్యులు దెలిసి తదీయాపరోక్షస్వయం ప్రకాశమానాఖండజ్యోతినింగాంచి నమ్మహామనంబువరిముంటిపట్టు సూక్ష్మరంధ్రంబులవి మత్యామగలుగునటులచేసిన అచలంబున నచలంబగు కావున ఇటులనుసౌజ్ఞరహస్యంబుల దెలిసినపిదప ఆశుకక ఆత్మానాత్మ విచారజనిత జ్ఞానానుభవంబులచే స్వానుభవసిద్ధి యెల్లప్పుడు యీమానసంబనుపురుషునికి కలుగుటయేగాక పరమపురుషత్వమును జనించుచున్నది అనగా (ఉప్పు యుదకమునగలిసియుదకమైనటుల) మనస్సు బ్రహ్మమునుసోకి బ్రహ్మమై పరిణమించును. వెండియు.

శ్లో॥ స్వయమంత ర్బహిర్వ్యాప్య । భాసయన్నఖిలంజగత్ ।
బ్రహ్మ ప్రకాశతేవహ్ని । ప్రతప్తాయసపిండవత్॥

అనిచెప్పినవిధంబున యినుపముద్దయు అగ్నిచే గాల్పగా లోనవెలుపల అగ్నిమయముగా నెటుల ప్రకాశించునో అటులనె సమస్తప్రపంచములలోన వెలుపలనిండి ప్రకాశించు పరబ్రహ్మమునందు మనోతత్త్వము వ్యాపించి బ్రహ్మతత్త్వమై ప్రకాశించును (దీనినే జీవేశ్వరైక్యమందురు) కావున ఆ అద్భుత మనముయొక్క చలాచలత్వ బలాబల పరాక్రమము లెల్లయుం తదేకావలోక యంతర్ముఖులైన యథార్థజ్ఞానులు సంస్కృతాంధ్ర పదములచే తమతమ శిష్యబృందములకు మనోమర్మంబుల విపులముగా తెలిపి సకలభయభ్రాంతుల రహితపరచి అచలపరిపూర్ణులగుటకు ననేక ఉదాహరణములు చూపి చక్కగా దెలియ ఉపన్యసించి జెప్పుదురు.

—* నిజాచార్యోపదేశలక్షణము. *—

ఓ ముముక్షువూ! వినుము ఆహా పరిశుద్ధ చంద్రప్రకాశంబగునట్టి దియు రువ్రాండమునకు అగ్రభాగంబున యున్నట్టి మాయామయమగు (మనమును) తమస్వాధీనంబగుటకై దివ్యతరంబగు నొక నిదర్శనసాధనముగలదు. ఎవ్విధంబన, అచలపరిపూర్ణధురీణులగు అనిమిషులచెంతజేరి తమనిజస్వరూపంబెరుంగ కోరిన పురుషోత్తముండు మున్నుగా గురుపుంగవులు జెప్పునట్టి నవవిధభక్తి క్రమంబులాచరించి అనగా,

శ్లో॥ శ్రవణం కీర్తనంవిష్ణో । స్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం । సఖ్యమాత్మ నివేదనం॥

అనుశాస్త్రోక్త ప్రకారంబుగ భగవద్విషయమును సాకారధ్యానంబొనర్చి తదేక నిష్ఠాగరిష్ఠుడగుచు అతితీవ్ర పరిపాక జ్ఞానవంతుడై తదీయగురుకులవాసమువదలక బహువిధశుశ్రూషలం చేయుచుండయప్పుడు ఆశ్రితజనరక్షకుండు నిరాకారభావంబులయందును తదనంతరము క్రమక్రమంబున తనయందే నిరూపించు యాభగవత్స్వరూపంబును దెల్పి విచారజ్ఞాన క్రమంబులైన సుసూక్ష్మ రహస్యంబులయందు, ఈనేత్రగోచరంబగు కరచరణాద్యవయవాకారవిరాట్ విగ్రహంబున స్థూలకుం

శ్రీతత్త్వార్థ సూక్తాలాపము.

ఓం, సూక్ష్మకుండలి, కారణకుండలి, మహాకారణకుండలి, పరమకుం డలియను నట్టి పంచకుండలీ సముదాయముల విచారింపించినసన రూప రూపాతీత లక్షణముల వీక్షించి, అనగా— క॥ కమలభవాండము లె ల్లను । విమలపుసజ్ఞానుతెల్ల వీక్షింపుచు నయా । విమలంబౌ మనముండగ । సుషుమ్నాంత పిండాండ మెక్కుచు చూడగ వేషా॥ అనియును, గీ॥ పిండాండ మధ్యమంబును ఆపజ్యోతి । బ్రహ్మాండ మధ్యను భానుజ్యోతి। నాదబిందు కళల సద్భూతంబగు జ్యోతి । విశ్వదాభిరామ వినర వేమా॥ అనిచెప్పినవి ధంబుగాను, శ్లో॥ బిందుమధ్యే జగత్సర్వం। బిందుస్త్రైలోక్య దర్పణం। బిందుమధ్యే స్థితం దేవం। బిందుఖేచర మధ్యయేత్॥ అను శ్లోకానుభవ రీత్యా అఖిలాండకోటి బ్రహ్మాండములెల్లను పైజెప్పిన బిందుమండలాంతర్భూతస్సై అణుస్వరూప మొందణగి యుండుటంబట్టి శ్రీగురు పుంగవు వలన బోధితుండవై యీకాయము నందే మర్మజ్ఞాన మనోభావంబుల తెలియ వలయును మరియు నానావిచిత్రంబు లైనచతుర్దశభువనంబు లెల్ల ఈమాయా కబళిత స్థూలశరీరంబు యందిమిడి యుండును నిది సూక్ష్మబోధవలన శ్రుతియుక్త్యను భవంబుచే చెప్పెద భక్తపావనా! మనోద్భూప్తి నొరుంచి వినుము.

శ్రుతి॥ దేహేతు పశ్చిమే భాగే । వీణాదండాఖ్య దేహభృత్
దీర్ఘాస్థి మూర్ధ్ని పర్యంతం । బ్రహ్మదండేతి కథ్యతే॥
తస్యాంతే సుషిరం సూక్ష్మం । బ్రహ్మనాడీతి సూరిభిః
ఇడా పింగళ యోర్మధ్యే । సుషుమ్నా సూక్ష్మరూపిణీ॥
సర్వం ప్రతిష్ఠితం తస్మిన్ । సర్వంగం సర్వతోముఖమ్
తస్యమధ్యగతా సూర్య । సోమాగ్ని పరమేశ్వరాః॥
భూతాలోకాదిశః క్షేత్ర । సముద్రాః పర్వతాశ్శిలాః
దీపాశ్చ నిమ్నగా వేదా । శాస్త్రవిద్యా కళాక్షరాః॥
సర్వమంత్ర పురాణాని । గుణాస్సర్వే దయోపిచ
బీజం బీజాత్మకాస్తేషాం । క్షేత్రజ్ఞః ప్రాణవాయవః॥

సుషుమ్నా మార్గగం విశ్వం । తస్మిన్ సర్వం ప్రతిష్ఠితం
అమరావతి నాసాగ్రే । పూర్వస్యాం దిశి వర్తతే॥
అగ్నిలోకస్తథా నేత్రే । దక్షిణే లోకే తిష్ఠతి
యామ్యాసంయమనీ శ్రోత్రే । నమలోకే ప్రతిష్ఠతే॥
నైరృత్యో హ్యాశ్రిత స్తస్మిన్ । నైరృత్యలోక ఆశ్రితః
విభావతీ ప్రతీచ్యాంతు । పృష్ఠే వారుణికా పురీ॥
వాయోర్గంధవతీ కర్ణే । పార్శ్వేలోకప్రతిష్ఠితః
సౌమ్యే పుష్పవతీ సౌమ్యా । సోమలోకస్తు కంఠతః॥
వామకర్ణే తు విజ్ఞేయా । దేహమాశ్రిత్య తిష్ఠతి
వామచక్షుషి ఐశానం । శివమసి మనోన్మనం॥
మూర్ధ్ని బ్రహ్మపురీ జ్ఞేయా । బ్రహ్మాండం దేహమాశ్రితమ్॥

అను శ్రుతి వచనములు ఘోషించు చుండుటంబట్టి పరమ యోగీంద్రు లెల్లయు యిట్టి నిర్మలంబైన విజ్ఞాన రాజమార్గం బెఱింగి కృతార్థులైరి. కావున చక్కగా మిక్కిలి యుత్సాహోత్సాహ పరోత్సాహము భజనంబు లంజగురుసన్నిధి సాంగోపాంగముగ సర్వము నెఱిఁగి ముందుగ రాజబాటనైన యొప్పు ముఖ్యసాధనోపాయంబు లైన సాంఖ్యయోగ, తారక యోగ, అమనస్క యోగంబులను, సర్వోత్తమంబైన మనోయభ్యాస మార్గంబుల నభ్యసించి పిదప క్రమక్రమంబున సర్వసంకల్ప రహితంబు గలిగి షడ్భావ వికారములు లేక శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములకు విలక్షణంబైన విదేహ కైవల్యంబను భగవద్దైక్య స్థితిగాంచు, సంద్రవల నచలన రహితంబగు, నాద, బిందు, కళాతీత అచల పరిపూర్ణ బ్రహ్మమై పరిణమించి ప్రకాశించు, నిదియే అమనస్క రాజయోగాను భవ మార్గ మనంబడు. తదనంతరంబ,

—* ఉన్నతవాక్య సారాంశము. *—

ఓ ఆర్యసంఘమా వినుండు! నానామార్గంబు లొప్పుపరిచ్ఛిన్నంబులైన మతకల్పనలు వారివారి గుణభేదనడకలకు వాటివాటికి సరియె

ఇటువు దుఃఖరహిత మొదవృత్తిమార్గంబైవియువేవు. అట్టియనుపారగపా
రావారంబగు దుఃఖభ్రాంతుల నివర్తిజేసితమకు బ్రహ్మైక్యము సిద్ధించుట
కై అనగా జన్మరహితునిచేయుటకై అభ్యాసవిచారంబును బ్రహ్మవిద్యను
మున్ను ఋషివరేణ్యులు చలనరహితమగా చక్కనిమూడిక్కులచే యభ్యసిం
చియు సుసూక్ష్మ విషయసూత్రంబుల ఆర్జించి సర్వదా తదాత్మావ
లోకనము చేయుచు ఉన్మనినిరంతర సమాధినిబొంది జన్మరహితులైరని
దార్ష్టాంత దృష్టాంత వాక్యములచే మీకెల్లరకు దెలిసిన విషయమే గ
దా. ఆప్రకారమే యీజగత్ ప్రపంచంబును బూటకవేషంబుల మానిలో
కస్తుతోటిపాటిగా వర్తించుచు "కించిద్బ్రహ్మం భ్రష్టాకారం" బను
సామెతచందంబున యీఅల్ప సుఖంబులు యొకకల్పపర్యంతంబు యనుభ
వించి నప్పటికిని తుదకు యోగభ్రష్టుండనిపించుకోవడమేగాని ప్రయో
జనం బించుకంతయును లేదని దెలిసి సర్వోత్తమంబగు వేదాంత విచా
రమే త్రికాలములయందును నిండుమనంబుచే అనుష్ఠించినట్లైన మనమె
గము కోరిన భగవదావలోక స్థితియం దైక్యంబు కలిగి తదేకావ
లోక స్థితిచే సర్వకాల సర్వావస్థ సర్వవస్తువుల యందంతటను విడువ
ని పరమార్థజ్ఞానంబు ఉత్పత్తియై శాశ్వతానంద సుఖంబు గలవారమై
యుండుదుమని నాముఖ్యాభిప్రాయము. వినుము శిష్యోత్తమా,

శ్లో॥ సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణంవ్రజ।
అహంత్వాం సర్వపాపేభ్యో మోక్షయిష్యామిమాశుచః॥

శ్రీకృష్ణునిచెప్పిన శ్లోకానుభవ ప్రకారంబున సకలధర్మార్థకామ మో
క్షములను భ్రాంతిస్వరూపములని భావించివిడచి భ్రాంతి రహితుండ
వైన నన్నురక్షకునిగా నీవునమ్మినాయందే ఐక్యమైతివేని సర్వపాప వి
ముక్తుడవగుదువు దుఃఖపడకుము కావున అచలపరిపూర్ణులయినబ్రహ్మ
వేత్తలు ధర్మార్థకామమోక్షములను కర్మాధీనములని బహువిధములవి
చారించి నిష్కళంక బ్రహ్మమై ప్రకాశింతురు.

ఓయి బుద్ధిమంతా! నీవును యిట్టితత్వ ప్రసంగములు జేయువా

రు మేజాతివారైనను యెట్టివారలైనను యెట్టిస్థలములయందున్నను. ర్తమాన భేదంబుల యోచించక అతితీవ్ర పరిపాక బుద్ధిమంతుడవై త క్షణంబె వారిని దర్శించి భగవద్విషయమందే వ్యామోహంబుగల వాడ వైయుండినట్లైన నీవు సకలసుఖసహితుండవై శీఘ్రకాలమందే సాక్షా న్మోక్షప్రదంబగు విశేషకైవల్యంబు నొందెదవు. ఇందుకుమేలాటిసం శయంబులేదు, కావున సరీక్షింపుము.

—॥ శిష్య వాక్యము. ॥—

శ్రీ సద్గురు దయాసాగరా! తమ్ముల ఆశ్రయించి భక్తుండనై త్వ దీయపాదకమలములు వదలక శుద్ధతత్వ పుంజంబులైయొప్పు మీయమృత తుల్యంబులగు వాక్యంబులయందు మానస జ్ఞాపకములనునిచి చెవులార విన్నప్పటినుండి నామితిమేర లేని సందేహంబులన్నియుం బాసిపోయె నే కృతార్థుండనైతి స్వామీ, శరణు, శరణు. ॥

శ్రీమత్త్రిలోకపవిత్రంబై వెలయు శ్రీతత్త్వార్థముక్తాకలాపంబ ను సుప్రసంగమును త్రికాలములనుచూచి చదువుకొను భక్తసంఘము లకు సకలార్థసంపదలు చేకూరుటయుంగాక సర్వశుభంబులుం కల్గు ట సిద్ధము.

తత్వకీర్తన.

నాధనామక్రియ రాగము- ఏకతాళము.

పల్లవి॥ రాజమార్గమిది వినరా- పరమార్థవిశేషముగనరా॥ అనుప ల్లవి॥ రాజరాజగురు రాజయోగసంయోగ యోగ యోగాంగ ప్రణ వహిత॥ రాజ॥

చరణములు. అంతరమా రవమునరా- బహువింత చిత్రకళలు గన రా॥ సంతతమును నా- నంతవిధములా- కాంతపలుకుహృద-యాంతరమ్మ గమున- వింతగలుగున- త్యంతలోకమం - దంతవెల్గుపుర - కాంతవైదు గురు- చెంత జేరివే - దాంతశాస్త్రముల - పంతములాడుచు - చింతదో లగిచీ - మంతకంటిలో - నంతరిక్షమున - శాంతరూపనా-దాంత మెరిగి రట॥ రాజ॥ ౧.

చపలములనువిడి వినరా - యిది-నేపములేని వహిగనరా॥

శ్రీ త్యా్గ్ధ ముక్తా కలాపము.

అప ప్రకృతుల - విపరీతమువిడి- ఉపముచేతగురు- కృపకుపాత్రు
డై - చర్యలు ములగుయా - తపములనువదలి - జపహోమ్మములౌ - యుప
భరితమునగు - అపరిమితైశ్వ్య - యుపదేశముగొని - అపఘన వాంఛల -
వుపనువిడచినా - యపరూపమునగు - అపవర్గము నా - యుపరతిసుఖ
ములు దపమోంగిరట॥ రాజ॥ ౨.

భువి విలక్షణముగనరా - మరి- అవయవ రహితమునరా॥

సవినయముగనా - రవిచంద్రులలో - చిపరవెల్గునీ - పవన మనసు
నిలి- కవలచేలంగుత్రి - భువనవిలక్షణ - చవిగని పనువడి- సువివేకము
చే - భవరహితదధా - రపముమించినీ - రవయువమునుతా - నవలీల
తొగని - అవలోకనముచే - నవలంబించిన - కవిపుంగవులిల- చవిమెరిం
గిరట॥ రాజ॥ ౩.


పంచభూత జగమనరా, మన - మెంచగల్గు భువిగనరా॥

పంచాక్షరములు - పంచవర్ణములు - పంచలింగములు - పంచ
స్థానములు - పంచపీఠములు - పంచబ్రహ్మములు - పంచముఖములును
పంచశక్తులును - పంచముద్రలును - మించిజూచుతరి - సంచితములువిడి
మంచిగుణాఢ్యుడై - బొంచి తావిచా - రించినయనమున - యుంచిమన
ములయ, మెంచియుందురట॥ రాజ॥ ౪.

గురువేంకట గురివినరా, వహి - నెరుగతత్వ మసీగనరా॥

పురహరునెరుగని - గురునగ్మచలము - నిరవెరిగియునీ - ధరసు
విచారము. స్థిరపడి ద్వాదశా - క్షరము లాంతమున - నిరవధికమునై -
నిరుపద్రవమై - నిరతిశయమునై - నిర్గుణపదమై - నిరువదైదువెలి - నర
యతీతుఝ - యెరుకావలదై - మరుపురానిదై - తిరుమలాఖ్యుడిల - త
రచి నెరిగనట॥ రాజ॥ ౫.

శ్రీత్యాగార్థ ముక్తాకలాపము అను సుప్రసంగము, సమాప్తము.



ఇట్లు

సకలజన విధేయుడు,

శ్రీ [illegible] - తిరుమలదాసాఖ్యుండు.

10734